క్లుప్తంగా

మహాయజ్ఞ క్రతువు ప్రారంభం



తెనాలిటౌన్: పట్టణ వీఎస్ఆర్ కాలేజ్ రోడ్డులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శరణాగతి పీఠం ఆధ్వర్యంలో నరేంద్ర దాస రామానుజస్వామి పర్యవేక్షణలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సుదర్శన లక్ష్మీ నరసింహ మహాయజ్ఞం క్రతువు ప్రారంభించారు. విశ్వశాంతి కొరకు, పాడి పంటల సుభిక్షంగా ఉండాలని, లక్ష్మీ నారసింహ క్రతువు ద్వారా సమాజ శ్రేయస్సు జరగాలని నరేంద్ర దాసస్వామి తెలిపారు. కార్యక్రమాన్ని యాజ్ఞిక బ్రహ్మ శ్రీమాన్ ముడుంబై శ్రీకాంత్ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

చెత్త బుట్టలు పంపిణీ



తెనాలిఅర్బన్: తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ ఏరియాలో ఉన్న వ్యాపారులకు మంగళవారం చెత్త సేకరణ బుట్టలను అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు, ఆరోగ్యాధికారి డాక్టర్ కె.హెలెన్ నిర్మలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాపుల ముందు విధిగా చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దుకాణాల్లో ఉత్పత్తి అయిన చెత్తను బుట్టల్లో వేసి కార్మికులకు అందజేయాలన్నారు. ఇలా చేయడం వలన మార్కెట్ ఏరియా పరిశుభ్రంగా ఉంటుందన్నారు. చెత్తను రోడ్ల పై వేసేవారిని గుర్తించి అపరాధ రుసుము విధించడం జరుగుతుందని హెచ్చరించారు.శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటరీ సెక్రటరీలు, నగరదీపికలు పాల్గొన్నారు.

కళాకారుడు స్టీవెన్‌బాబుకు సన్మానం



తెనాలిఅర్బన్: నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో మంగళవారం శ్రీ మద్విరాటపర్వం చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. బుధవారం శ్రీ కృష్ణ సత్య చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం సాంఘిక, రంగస్థల కళాకారుడు, హాస్య నటుడు పినపాటి స్టీవెన్‌బాబును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కె.రాజా, మెగావత్తు మనోహర్ నాయక్, కొడాలి రఘునాథ్, శెట్టి నాని, జుగుంట నాగరాజు, కారుమూరి జక్రయ్య, మానేపల్లి నరసింహాచారి, పెమ్మసాని పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

అధికారులను కలిసిన డీలర్ల సంఘ నాయకులు



తెనాలిరూరల్: రేషన్ డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దివి లీలామాధవరావు తెనాలిలో అధికారులను మంగళవారం కలిశారు. తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, తహసీల్దార్ కె.రవిబాబులను కలిసి డీలర్ల సమస్యల గురించి చర్చించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతు పుష్పగుచ్చాలు అందజేశారు. ఆయన వెంట తెనాలి రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కోటిరెడ్డి, అశోక్‌కుమార్, నాగేశ్వరరావు, బీఎస్ మల్లేశ్వరి, బి.పద్మావతి, లక్ష్మీ జ్యోతి, టి.దీనకుమారి, సని సుమన్ తదితరులు ఉన్నారు.

చెట్లు తొలగించాలని వినతి



తెనాలిఅర్బన్: చెంచుపేటలోని ఈద్గా ప్రహరీ వద్ద చెట్లు మొలచి గోడలు పగుళ్లిచ్చాయని వాటిని వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈద్గా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ గౌస్, సయ్యద్ బాషాలు మున్సిపల్ చైర్‌పర్సన్ ఖలేదా నసీమ్‌ను కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్‌పర్సన్ చాంబర్‌లో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. కొద్ది నెలల్లో రంజాన్ మాసం రానున్నదని, ఆ రోజున పెద్ద సంఖ్యలో ముస్లింలు అక్కడ నమాజ్ చేసుకుంటారని గుర్తు చేశారు. చెట్లను తొలగిస్తే తాము ప్రహరీకి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. దీనిపై స్పందించిన చైర్‌పర్సన్ పరిశీలించి తగు చర్యలు తీసుంటామని హామీ ఇచ్చారు.

స్ఫూర్తిప్రదాత సావిత్రీబాయి ఫూలే



సావిత్రీబాయి ఫూలే చిత్రపటం వద్ద నివాళి



అంగలకుదురులో ఉపాధ్యాయినులను సత్కరించిన దృశ్యం

వాడవాడలా ఘనంగా సావిత్రీబాయి ఫూలే జయంతి

తెనాలి: విద్య ద్వారా సమాజంలోని అసమానతల తొలగింపునకు జీవితకాలం కృషిచేసిన సావిత్రీబాయి ఫూలే స్ఫూర్తిప్రదాతగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సావిత్రీబాయి ఫూలే జయంతి రోజైన మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ బీసీ విభాగం నేతలు నివాళులర్పించారు. భర్త జ్యోతిబా ఫూలే ప్రోత్సాహంతో చదువుకున్న సావిత్రీబాయి ఫూలే దేశంలో మహిళా విద్యకు ఎంతగానో కృషిచేసినట్టు చెప్పారు. ప్లేగు వ్యాధి బాధితులకు సేవచేస్తూ ఆ వ్యాధితోనే కన్నుమూసిన సావిత్రీబాయి మహనీయురాలని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం పట్టణ అధ్యక్షుడు కోలా వాసు, కృష్ణబలిజ, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ కావటి నిర్మల, నియోజకవర్గ బీసీ నాయకుడు కొడాలి క్రాంతికుమార్ మాట్లాడారు. మల్లెబోయిన రాము, పెసర్లంక రమణ, రాళ్లబండి కృష్ణకిశోర్ రాజు, కావేటి ఈశ్వర్, రాష్ట్ర భట్రాజు కార్పొరేషన్ డైరెక్టర్ రాళ్లబండి సుష్మ, జకారీ, కౌన్సిలరు వీర్లపాటి విజయలక్ష్మి, కాళిదాసు సత్యం తదితరులు పాల్గొన్నారు. తొలుత సావిత్రీబాయి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు.

ధీర వనిత సావిత్రిబాయి...

తెనాలిరూరల్: మహిళా విద్య ఆవశ్యకతను గుర్తించి, స్వాతంత్ర్యానికి పూర్వమే పాఠశాలను ప్రారంభించి తెలియజేసిన ధీరవనిత సావిత్రిబాయి ఫూలే అని అంగలకుదురు జెడ్పీ హైస్కూలు హెచ్ఎం డాక్టర్ డి.రోజ్‌లాడ్ పేర్కొన్నారు. సావిత్రి బాయి ఫూలే జయంతిని స్కూలు ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ రోజ్‌లాండ్ మాట్లాడుతూ కేవలం నాలుగేళ్ల కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 20 పాఠశాలలను ప్రారంభించి, విద్యా ఉద్యమం ప్రారంభించిన తొలి మహిళ సావిత్రిబాయి అని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయినులను సత్కరించారు. అదేవిధంగా పెదరావూరులోని జెడ్పీ హైస్కూలులో సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల హెచ్ఎం కె. ప్రభాకరరావు మాట్లాడుతూ సావిత్రబాయి ఫూలేను ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు, మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ సంఘ కార్యాలయంలో...

తెనాలిఅర్బన్: సంఘసంస్కర్త సావిత్రీబాయి ఫూలే జయంతిని గాంధీచౌక్‌లోని పట్టణ బీసీ సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం తెనాలి పట్టణ అధ్యక్షుడు మేడిబోయిన గంగా మాట్లాడుతూ భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి ఫూలే అని కొనియాడారు. మహిళల చదువుకు అధిక ప్రాధాన్యం ఇచ్చి అనేక మందిని ఆ దిశగా నడిపించారని గుర్తు చేశారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల ఏడోవ తేదీన జరగనున్న బీసీవర్గాల చైతన్య ర్యాలీ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కొడాలి సుబ్రమణ్యం, గండికోట రాజరమేష్, కందుల సాంబశివరావు, పోలిశెట్టి వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



హెచ్ఎం షేక్ మౌలాబీని సన్మానిస్తున్న శివశంకర్, భానుప్రసాద్, తదితరులు

సావిత్రీబాయి ఫూలే సేవలు మరువరానివి...

తెనాలిఅర్బన్: విద్యతో మహిళల జీవన విధానాన్ని మార్చవచ్చని భావించి మహిళా అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన సావిత్రీ బాయ్‌ఫూలే సేవలు మరువరానివని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు తన్నీరు శివశంకర్ పేర్కొన్నారు. సావిత్రీ బాయి ఫూలే జయంతిని కొత్తపేటలోని మున్సిపల్ బాలురోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ హెచ్ఎం షేక్ మౌలాబీని సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చుక్కా భానుప్రసాద్, కాసరనేని శ్రీనివాసరావు, చావాలి రాంబాబు, ఉపాధ్యాయులు రాజరాజేశ్వరి, కృష్ణవేణి, ప్రకాష్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరావు, వేదికపై ఎంపీడీఓ, వైద్యులు

తెనాలిటౌన్: ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. రూరల్ మండలం కొలకలూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం పీహెచ్‌సీలో జరిగింది. సమావేశానికి కమిటీ చైర్మన్, ఎంపీపీ శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెట్టారని, దీని ద్వారా గ్రామీణ ప్రాంతంలో కూడా వైద్యులు ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు అందించవచ్చన్నారు. గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాల్లో కనీసం ఫస్ట్ ఎయిడ్(ప్రథమ చికిత్స) కిట్‌లను ఏర్పాటు చేయాలని వైద్యులకు సూచించారు. పీహెచ్‌సీలో సమావేశాలు నిర్వహించుకునేందుకు మండల పరిషత్ నిధులతో షెడ్డు నిర్మాణం చేస్తామని ఎంపీపీ చెప్పారు. ఎంపీడీవో విజయాలక్ష్మిణ్ మాట్లాడుతూ ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా ఆరోగ్య సిబ్బంది ఉండాలని, విధి పట్ల అంకిత భావంతో పనిచేయాలన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్‌వీ సుబ్బారావు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవలను తెలియజేశారు. త్వరలో పీహెచ్‌సీలో 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామసర్పంచి చొప్పర ప్రీతి, కోపల్లె సర్పంచి, చింతలకుమారి, పీహెచ్‌సీ వైద్యులు హనీఫ్, డాక్టర్ సుబ్బారావు, ఇన్‌చార్జి డాక్టర్ దిలీప్, హెచ్‌వీ ప్రసన్నలక్ష్మి, ఎంపీహెచ్ఈఓ నాగరాజు, ఎంపీహెచ్ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

లంక సాగు భూములు పరిశీలించిన జేసీ



లంక సాగు భూములు రికార్డులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ రాజకుమారి, సబ్ కలెక్టర్

కొల్లిపర: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొల్లిపర మండల పరిధిలో లంక సాగు భూములు ఎక్కడ ఉన్నాయి, వాటికి పట్టాలు ఇవ్వచ్చా లేదా అన్న అంశాలు పరిశీలిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. మంగళవారం మండలంలోని అన్నవరపు లంక, బొమ్మువానిపాలెం లోని లంకసాగు భూములను తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ , తహసీల్దారు జి.నాంచారయ్య, ఎంపీడీఓ పి.శ్రీనివాసులు, మండల సర్వేయర్ శివప్రసాద్‌లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో సుమారు లంక పంట భూములు 250 ఎకరాలు ఉన్నాయని, అవి ఎక్కడ నుంచి ఎక్కడ వరకు ఉన్నాయి, వాటి వివరాలు పరిశీలించడం జరుగుతుందన్నారు. పరిశీలన అనంతరం ఈ వివరాలు పూరిస్థాయిలో నివేదికను తయారు చేసి త్వరలోనే ఉన్నత అధికారులకు అందజేయటం జరుగుతుందన్నారు. వారి వెంట డీటీ బాలకృష్ణారెడ్డి, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్ఓ బాను, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

నేడు హుండీల ఆదాయం లెక్కింపు

మంగళగిరి: లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు ఈఓ రామకోటిరెడ్డి తెలిపారు. దేవస్థానానికి సంబంధించి ఎగువ, దిగువ సన్నిధులతో పాటు పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయాలకు వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుబడులను లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.

భూ హక్కులు కల్పించాలి

ఎమ్మెల్యే ఆర్కేకు బాధితుల వినతి

మంగళగిరి: యర్రబాలెంలోని సర్వే నంబరు 774లో నివశిస్తున్న పేదలకు భూ హక్కులు కల్పించాలని బాధిత కుటుంబాలకు చెందిన పలువురు మంగళవారం నగరంలోని కార్యాలయంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)ని కలిసి వినతి పత్రం అందజేశారు. గత కొన్నేళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నామని, ఈ నేపథ్యంలో 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యర్రబాలెంలోని సర్వే నంబరు 774ను అసైన్డ్ భూములుగా ప్రకటించి రిజిస్ట్రేషన్లను నిలిపివేసినట్లు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకువచ్చారు. వాస్తవానికి 1954 సంవత్సరానికి ముందు అసైన్డ భూములను రిజిస్ట్రేషన్ చేయాలని హైకోర్టు కూడా తీర్పునిచ్చిందని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్కే తహసీల్దార్‌తో విచారణ చేయించి న్యాయం చేస్తానని హామీనిచ్చారు. వైఎస్సార్ సీపీ నాయకులు గుండాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

23 మందికి నూతన పెన్షన్ల పంపిణీ



లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్న కఠారి హరీష్

తెనాలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతలకు ఇస్తున్న పెన్షనును రూ.2500 నుంచి రూ.2750లకు పెంపుదల చేసినట్టు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కఠారి హరీష్ చెప్పారు. పట్టణ 11వ వార్డులోని కొత్తగా ఈనెల నుంచి 23 మందికి పెన్షన్లు మంజూరు కాగా, వారందరికీ మంగళవారం అక్కడి సచివాలయంలో రూ.2750 చొప్పున పింఛను మొత్తాలను కఠారి హరీష్ పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో నియోజకవర్గంలో వీలైనంత ఎక్కువమంది లబ్ధికలిగేలా స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కృషిచేస్తున్నారని గుర్తుచేశారు. ఆ క్రమంలో గత ఆరునెలల్లో కేవలం 11వ వార్డులోనే 23 మందికి కొత్తగా పెన్షన్లు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి చెప్పినట్టుగా త్వరలోనే పెన్షను మొత్తాన్ని రూ.3000లకు పెంచుతారని తెలిపారు. లబ్ధిదారులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శివకుమార్‌ను ఆశీర్వదించాలని కోరారు. మాజీ కౌన్సిలరు బచ్చు రాఘవరావు, కడియం నాగేశ్వరరావు, షేక్ మౌలాలి, ఎరికలపూడి జయప్రద, కర్నాటి సురేష్, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఏపీఎస్పీ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మంగళగిరి: నగర పరిధిలోని ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక బెటాలియన్ ఆవరణలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా తాటి కృష్ణారావు నాయుడు, ఉపాధ్యక్షులుగా పి.పావనరావు, కార్యదర్శిగా వీకే గోవర్ధనరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంఎస్‌కే శ్రీధర్, సహాయ కార్యదర్శిగా ఎస్.తుకారామ్, కోశాధికారిగా ఎస్ఎస్ శంకరరెడ్డి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ప్రతి హామీ నెరవేర్చిన ఘనత జగనన్నదే

నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్

తాడికొండ: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం తాడికొండ ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం రూ.2,750 చొప్పున పెంచి ఇస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్న వారికి పెన్షన్ వచ్చేది కాదని, పెన్షన్ తీసుకోవాలంటే 7-10 రోజులు లైనులో నిల్చొని వృద్ధులు, వికలాంగులు నానా ఇబ్బందులు పడేవారన్నారు. కానీ నేడు ఆ విధానానికి చెక్ పెడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సచివాలయ వ్యవస్థ ద్వారా వలంటీర్లు ఒకటో తేదీనే పింఛన్ సొమ్మును ఇంటింటికీ వెళ్లి అందించే పరిస్థితి కల్పించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రతి మహిళను లక్షాధికారిగా చేయాలనే ఆశయంతో జగనన్న ప్రతి డ్వాక్రా మహిళకు రూ.2 లక్షల చొప్పున రుణం అందజేస్తున్నారని గుర్తుచేశారు. అనంతరం పెన్షన్ లబ్ధిదారులు, పార్టీ నాయకులు, వైఎస్సార్ సీపీ అభిమానులతో కలిసి ఆయన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి పెన్షన్‌లు అందజేశారు. సర్పంచ్ తోకల సరోజినీ, ఫిరంగిపురం ఎంపీపీ సహేలా నర్గీస్, డీసీఎంఎస్ డైరెక్టర్ దాసరి రాజు, వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, ముఖ్య నాయకులు తాళ్ల నాగరాజు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్‌లు కొమ్మినేని రామచంద్రరావు, అవుతు శ్రీనివాసరెడ్డి, దామినేని రాము, జిల్లా కార్యదర్శి మల్లంపాటి రాఘవరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొర్రా వెంకటేశ్వరరెడ్డి, ఎస్టీ సెల్ నాయకులు తోకల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకోనేరు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరి: నగరంలోని లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన పెద్ద కోనేరు (కల్యాణ పుష్కరిణి) అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అధికారులకు సూచించారు. మంగళవారం పెద్ద కోనేరు అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల నాణ్యతలో రాజీపడకుండా వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేసి స్వామివారి తెప్పోత్సవం నాటికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎ.రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంచార పశుఆరోగ్య సేవలు వినియోగించుకోవాలి

ఫిరంగిపురం: పాడి రైతులు డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ డెప్యూటీ డైరెక్టర్ కేవీవీ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని పశువైద్యశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పేషంట్ రిజిస్టర్, అటెండెన్స్, సెమన్‌స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 నంబర్‌కు ఫోన్ చేసినట్లయితే పశువైద్యుడు, సిబ్బంది వచ్చి పశువులకు చికిత్స అందజేస్తారని చెప్పారు. పాడి రైతులకు త్వరలో పశుకిసాన్ క్రెడిట్ కార్డు (పీకేసీసీ)ను అందజేస్తామన్నారు. దీనిద్వారా రైతులకు పశువులను కొనుగోలు చేసుకొనేందుకు రుణ సదుపాయం లభిస్తుందని చెప్పారు. చేయూత పథకం ద్వారా ఎందరు రైతులు గొర్రెలు, మేకలు, పశువుల కోసం నమోదు చేసుకున్నారని పశువైద్యాధికారి కోటిరత్నంను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.శ్రీనివాసరావు, మేడికొండూరు పశువైద్యాధికారి మౌనిక ఉన్నారు.

మార్కెట్ యార్డు క్యాలెండర్ ఆవిష్కరణ

మంగళగిరి: మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం నగరంలోని ఆటోనగర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే), మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు సెక్రటరీ సీతారామయ్య, పార్టీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవితో పాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.